# పాంచాలి

శ్రీమతి పెరుమాళ్ల సత్యవతి

అహల్యా ద్రౌపదీ తారా తారా మండోదరీ
పంచకన్య పఠేన్నిత్యం సర్వపాప నివారణం॥

అని మా నాన్నగారి శ్లోకం ప్రతి నిత్యమూ నిద్రలేవగానే పఠిస్తున్న పంచ మహా పతివ్రతలలో ద్రౌపతి ఒకతె.

పాంచాల దేశపు (యిప్పటి పంజాబు) రాజ కుమారి అగుటచే పాంచాలి అనీ ద్రుపదస్య అపత్యం పుమ్యాయితి ద్రౌపదీ (ద్రుపదుని కుమార్తె అగుటచే ద్రౌపది) అని యీమెకు పేర్లు - కృష్ణ - కృష్ణవర్ణ అని మహాభారతంలో వేదవ్యాసుని వర్ణనలను బట్టి యీమె నలుపురంగు దేహఛాయ గలదని రుజువగు చున్నది. నల్లని—వారిలో కూడ గొప్ప స్ఫురద్రూపులు ఉందురనీ: సౌందర్యానికి కారణం దేహఛాయగాక లావణ్యమే (Lustre) ననీ ద్రౌపదీదేవి అపురూప సౌందర్యం ప్రపంచానికి చాటుతూంది - ఎంత రూప వతిగాకపోతే యీమెను చేబట్టటానికి - నానాదేశ రాజకుమారులు ద్రుపదుని మత్స్య యంత్ర నియమాలకు బద్ధులయి ప్రయాసపడుతారు - తుదకు బ్రాహ్మణ వేషంలో ఉన్న అర్జుననకు భార్య అయినదని అంత యీను వెలిబుచ్చారు. ఇంతేగాక సైంధవుడు, కీచకుడు యీసాధ్వీ సౌందర్య పిపాసలో మాన ప్రాణాల్ని కోల్పోయారు.

ఈమెకు పంచపతులు కల్గుటకు కారణం, గత జన్మలో దాంపత్య సుఖం కోసం కలువరిస్తూ తపించి తపించి భగవత్సాక్షాత్కారముకాగా భర్త భర్త భర్త భర్త భర్త అని అయిదు పర్యాయాలు పల్కినదనీ, ఆరవ సారిగూడ "భ"అని ఉపక్రమింపబోయినట్లు - ఆ కారాణంచేత పంచ భర్తృక అయిందనీ, ఆరవసారిగూడ అనబోయిన కారణంగా యీమెకు కర్ణునిమీద కూడ మనసులో మక్కువయుండేది అనీ అంటారు. ఏది ఎలాగున్నా యీమె కామాతుర అని తెలుస్తుంగి. శ్రీ కృష్ణభగవానుగు పాండవుల అరణ్య వాస సమయంలో వీరి వీరి మనోభావములు వీరిచేత పలికించుటకై ఒక మాయా చూత్ ఫలం కాల్పిస్తాడు. మీమనోగత భావాలు చేపుతేనేగాని అది మీకు అందదు అని చెప్తాడు — అందరూ తమతమ ఉద్దేశ్యాలు చెప్తారు. ద్రౌపది "భ్రాతరం, పితరంచాపి మాతరం, శ్వసురం తథా యోనిర్ద్రవతి నారీణాం తథ్యంమే బ్రూహి కేశవ" అంటుంది తన మనోగత కామాతుర భావాన్ని నారీలోకానికంతా అంటగట్టుతుంది.

(* పంచనామ)

స్త్రీవ్యక్తులలో అరుదుగా కన్పించే చాకచక్యం-మాటకారితనం - తత్రాపి హేతువాదస్ఫూర్తి యీమెలో ప్రశంసనీయాలు; అపూర్వ ప్రతిభావంతురాలు

మాయాజూద్యంలో పాండవుల ఓటమి - సుయోధనుని అక్రమచర్య - ఏకవస్త్రగా యున్న పాంచాలిని సభకు రమ్మని వర్తమానము - యివి యీమెను యెంతో కలంచివేసినై. అటువంటి దీన స్థితిలోకూడ చలించలేదు. ఎన్నో సంవత్సరాలు హైకోర్టు వకీలుగా యున్నమహావ్యక్తినిమించి చాతుర్యంగా వాదించింది.

"నన్నోడి తన్నోడెనా లేక తన్నోడి నన్నోడెనా యీ ధర్మరాజుగారు? - ముందుగా తానే పందెములో తనంతట తనను ఒడ్డుకొని ఓడినపుడు - కౌరవుల బానిసగా అయి తన సర్వహక్కులు కోల్పోయినపుడు యిక ద్రౌపది పట్ల తనకేమీ హక్కు లేదే! ఆమెను పందెములో ఘణముగా ఎలా ఒడ్డగలడు? యిది చెల్లని విషయం - అదీగాకుండా తాను (ద్రౌపది) ధర్మరాజుకు ఒక్కనికే భార్యగాదే - యింకా నలుగురు పతులున్నారు. అటువంటపుడు అయిదుగురి - సొత్తును తానొక్కడు యెలా ఒడ్డగలడు?"

యీ ప్రశ్నల్లో యెంత "లా" ఉందో చూడండి. పాండవులను యుద్ధమునకు ప్రోత్సహించినది గూడ

యీమే. ఏదో - ఒకటి రెండు ఊళ్లయినాసరే తీసుకొని శాంతంగా కాలక్షేపం చేదామనే భావంతో తమతమ అభిప్రాయాలను చెప్పుతారు దూతగా వెళ్లనున్న కృష్ణ భగవానునితో పంచపాండవులు. తోక త్రొక్కిన త్రాచులాలేస్తుంది ద్రౌపది - పాపం, అవమాన ప్రజ్వలితాగ్ని ఆకాశానికంటుకుంది ఆమె మానస పథంలో. - "మీకు పౌరుషము - పరాక్రమము లేకపోతే యింట్లో కూర్చోండి మాతోడికోడండ్రు హిడింబి, సుభద్ర - మా కుమార వర్గంతో మేము యుద్ధం చేయగలం" అని ఉద్రేకంగా క్రోధాన్ని తెల్పుతుంది. సుక్షత్రియ యువతికి ఉండే యీ ప్రతీకార చింత శరీరంలోని ప్రతి అణువులోనూ ఉంటుందనే విషయం భారత నారీచరిత్ర రుద్రమదేవి ఝాన్సీ లక్ష్మీబాయి మొ॥ వీర వనితల జీవితాలను చాటుతుంది. చాలామంది అంటారు-18 అక్షౌహిణీల సైన్యం స్వల్పకాలంలో నశించిందంటే అర్జునిడి పరాక్రమంకాదు - భీముడిగదా ఘాతంకాదు - అసలు ద్రౌపది మహాశక్తి రాత్రి సమయాల్లో తన నిజస్వరూపంతో బయలుదేరి ప్రతిపక్షు సైన్యాన్ని నాశనం చేస్తూండేదిఅని.

యుద్ధం అయిపోయింది. కౌరవ సైన్యంలో రథత్రయం - అశ్వత్థామ - కృపాచార్యుడు - కృతవర్మ యీమువ్వురు మాత్రం తొడలు విరిగి కొన ఊపిరితో ఉన్న దుర్యోధనుణ్ణి ఊరడిస్తారు. తన తండ్రిని అన్యాయంగా పాండవులు చంపివేశారనే క్రోధంతో అపాండవం చేసి తీరుతానూ-యీ రాజ్యం వాళ్లకు కూడ దక్కదు అంటూ ఉద్రిక్తుడై అశ్వత్థామ లేచాడు. అశ్వత్థామ శక్త్యోపాసకుడు - ఆనాడు శివశక్తి చేత ప్రసాదింపబడిన తిరుగులేని వాడిఖడ్గం చేబూని - శక్తి స్వరూపమా అన్నట్లు భీకరంగా ఒక్కసారి ఆ అర్ధరాత్రి సమయంలో పాండవుల డేరాపై పడ్డాడు - సశేషంగా ఉన్న సమస్తసైన్యం ధృష్టద్యుమ్నుడు (పాంచాలి అన్నగారు) ఉపపాండవులు (పాంచాలీ కుమారపంచకము) ఆ దారుణాస్త్రానికి గురి అవుతారు.

ఈ ఘట్టంలోని ఉపపాండవుల మృతి యెంత కఠినుడినయినా కరగించేటట్లు వ్రాశాడు తిక్కన మహాశయుడు "బాలుర బావు కర్ణములబట్టి కలంగి చెలంగి నోరువం జాలక........" అనే పద్యాన్ని నుంచి పాంచాలీ విలాప ఘట్టం కరుణ రసానికి నిలయం - చదువరులు కంటతడి పెట్టకమానరు "వాణ్ణి పట్టి తెచ్చి ముక్కలుగా ఖండించి నీ ప్రతీకార చింత బాయిచేస్తాను" అని రౌద్రమూర్తి అయి అర్జునుడు బయలుదేరుతాడు.

ఎంత క్రోధం ఉందో అంత మార్దవహృదయా "నేను కడుపుశోకంతో యెంత విలపిస్తున్నానో అలానే ద్రోణి [illegible] గురుపత్ని యీ దుర్మార్గుడి మృతికి దుఃఖిస్తుందే" అని సమాధాన పరుస్తూ తానే అర్జునుని నివారిస్తుంది.

శిరోమణిని ఊడబెరికి జీవన్మృతుడిగాచేసి వదలివేశారు అశ్వత్థామను.

ఉపపాండవుల మృతి విషయంలో పూర్వ విమర్శకులు యేమీ చెప్పలేదు. ఆధునికులు చరిత్రను ఆధారంగా చేసుకొని కొన్ని సత్యాలు చెపుతున్నారు.

కురుక్షేత్రంలోకి యుద్ధముకు బయలుదేరేముందు యిరు పక్షాలవారు వీలునామాలు వ్రాసుకొన్నారు. యుదంనుంచి బ్రతికి బయటకు వచ్చేదీ జయాపజయాలు యెలా యుండేదీ యెవరు చెప్పగలరు? అందువూలాన ఆస్తి పాస్తుల సంక్రమణ గూర్చి వీలునామరాసుకోవడం ఆకాలపు యుద్ధసమయాల్లో పరిపాటిగావుండేది పాండవులు వ్రాసిన వీలునామాలో తమ రాజ్యముకు యువరాజ్య పట్టాభిషేకం అభిమన్యునికి జరుగునట్లు వ్రాశారు - తమ మేనల్లులకు కాకుండా అభిమన్యునకు యీ యువరాజగిరీ అనేది పంజాబు రాజులకు (ద్రౌపతీదేవి తమ్ములకు) కన్నెర్ర కల్గించి-అందువూలాన కుతంత్రసమగములో గుట్టుగా పద్మవ్యూహ సమయంలో అజ్ఞానుడయిన అభిమన్య కుమారుని ఉసిగొల్పి - అతనికి పద్మవ్యూహము నుంచి తిరిగివచ్చుట తెలియదనే విషయం యెరిగియుండికూడ, "తర్వాత మేము చూస్తాంగదా"

అని ప్రోత్సహించి పంపారు — పాంచాల రాజులు- పాపం ! పసిబాలుడు అభిమన్యు కుమారుడు పద్మ వ్యూహంలో ఆహుతి అవడం తలితండ్రులయిన సుభద్రార్జునులు - మేనమామ కృష్ణభగవానుకే గాక పాఠకులకు మనకుకూడా దుఃఖం కల్గిస్తుంది మహా భారతంలో యీ ఘట్టం.

ఈ కుతంత్రాన్ని తెలుసుకొన్న కృష్ణుడు పంజాబు రాజులు తమ మేనల్లుని చంపించి నందుకు గాను, యుద్ధానంతరం ఆఖరు రోజున అశ్వత్థామ శివశక్తి ఆవహితుడై తమగుడారం పైకి వస్తున్నాడనే రహస్యం తనకు తెలిసి తన బావమర్దులు పాండవులను తమ్ముడు సాత్యకి మొ॥ ఆత్మీయులను॥ యిక్కడ ఎందుకు - యివ్వాళ సుఖంగా నిద్రపోదాం - 18 రోజులనుంచి నిదురలేదు యింటికి పోదాం - డేరాల వద్ద మన పంజాబు అన్నయ్యలు ద్రుష్ట ద్యుమ్నుడు మొ॥ వాళ్లు పిల్లలు ఉంటారు - మనం వెళ్లుదాం అంటు వారిని మాత్రం రక్షించడానికి యింటికి తీసుకొని వెళ్లాడు - అర్ధరాత్రి సమయంలో అశ్వత్థామవచ్చిడేరాలలో ఉన్న సమస్తప్రాణికోటితో పాటు ఉపపాండవుల్ని - పంజాబు రాజుల్ని (ద్రుష్ట ద్యుమ్నుడు మొ॥ వారిని) కూడ తుద ముట్టించాడు- తన మేనల్లుని వారు చంపించినందుకు గాను- వారిని వారి మేనల్లులను అశ్వత్థామ కసి ధారకు బలిచేశాడు. ప్రతీకార చింతలో కృష్ణ మూర్తి — ఇది చారిత్రక సత్యం - అభిమన్యుడి మృతికి కృష్ణుడు కారణమనే పుక్కిటి పురాణాలు అర్థంలేనివి — ఎవరయినా వాత్సల్య పాత్రుడయిన మేనల్లుని చంపుకుంటారా?- కల్ల-

మహాభారతం కేవలం బాహ్యవిమర్శ చేయడం వెర్రి ద్రౌపదిని గూర్చి యింకా యెన్నో అంత రార్థాలు చెపుతారు - పంచభర్తలు అనేది పంచ ప్రాణములు అనీ ద్రౌపది — ఆత్మస్వరూపం అనీ రకరకాలుగా చెపుతారు. ఏది ఎలాగున్నా ద్రౌపది ఒక ప్రజ్ఞాధురంధరశాలి మహారూపసి - ఉత్తమ యిల్లాలు అనే విషయం చారిత్రకసత్యం.

—o—

ఏజంట్లుకావాలి !

బొంబాయి, హైదరాబాద్, సికిందరాబాద్, గుంటూరు, ఒంగోలు, కడప, తిరుపతి - యింకా యితర ప్రదేశాలలో మా పత్రికలు అమ్మబడని చోట్లలో తమ స్వంత బాధ్యతపై అమ్ముటకు — ఏజంట్లుగా నున్నవారికి రూ. 100/-కు రూ. 20/-లు. కమీషను, ఒక ఫ్రీకాపీ యివ్వబడును.

అడ్వర్టైజుమెంటులను కాన్వాస్ చేయువారికి మంచి కమీషను సదుపాయముల నివ్వగలము.

వివరములకు:

గృహలక్ష్మి కార్యాలయం

రాయపేట, మద్రాసు-14